# ఇందరికీ అభయంబు లిచ్చు చేయి

**రచయిత:** శ్రీ తాళ్లపాక అన్నమాచార్య
**తాళం:** ఆది తాళం

**రాగం:** కాంభోజి రాగం
**క్రియలు:** 8

**పల్లవి:**
ఇందరికీ అభయంబు లిచ్చు చేయి |
కందువగు మంచి బంగారు చేయి ||
|| ఇందరికీ ||

**చరణం-1:**
వెలలేని వేదములు వెదకి తెచ్చిన చేయి |
చిలుకుగుబ్బలి క్రింద చేర్చు చేయి ||
కలికియగు భూకాంత కౌగిలించిన చేయి |
వలనైన కొనగోళ్ళ వాడి చేయి ||
|| ఇందరికీ ||

**చరణం-2:**
తనివోక బలిచేత దానమడిగిన చేయి |
ఒనరంగ భూదాన మొసగు చేయి ||
మొనసి జలనిధి యమ్ముమొనకు దెచ్చిన చేయి |
ఎనయ నాగేలు ధరియించు చేయి ||
|| ఇందరికీ ||

**చరణం-3:**
పురసతుల మానములు పొల్లసేసిన చేయి |
తురగంబు బరపెడి దొడ్డ చేయి ||
తిరువేంకటాచలా ధీశుడై మోక్షంబు |
తెరువు ప్రాణుల కెల్ల తెలిపెడి చేయి ||
|| ఇందరికీ ||

Kshetra Carnatic Classical & Kuchipudi Dance Classes
+91 9966200544